క్లుప్తంగా

వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా కాల్వశ్రీరాంపూర్‌లో మంగళవారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి బోనాలు వైభవంగా జరుపుకున్నారు. మహిళలు నెత్తిన బోనాలతో, డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలు దేరి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు రాణవేన శ్రీను, మాజీ ఎంపీటీసీలు బంగారి లావణ్య రమేశ్, పోట్యాల మొండయ్య, మొగిలి సదానందం పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్లకు సన్మానం



సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

ధర్మారం: మండల కేంద్రంలో ఆర్మీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మీ జవాన్లను సన్మానించారు. వాసవీక్లబ్ అధ్యక్షుడు మల్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్మీజవాన్లు చంద మహేశ్, అనవేని అశోక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, కోశాధికారి గుంత సతీశ్, క్లబ్ సీనియర్ సభ్యుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలగందుల అశోక్, జిల్లా జాయింట్ సెక్రటరీ కొల్లూరి కిషోర్, మల్యాల శివ, ఈగం ప్రసాద్, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



బహుమతి అందజేస్తున్న సీఐ, ఎస్సైలు

రామగుండం: క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని రామగుండం సీఐ తంగళ్లపల్లి ప్రవీణ్ అన్నారు. బుధవారం యువ న్యాయవాది, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ ఆధ్వర్యంలో అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కాగా గ్రామానికి చెందిన ఎస్సై ఉద్యోగం సాధించిన ప్రణీత్‌ను, కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన పల్లె శ్రీనివాస్, బండి సాయి, పుట్ట రాహుల్, పైడిపల్లి సాగర్‌ను సీఐ సత్కరించారు. అనంతరం ఫైనల్ విజేత ప్రణీత్ జట్టుకు, రన్నరప్ వెంకటేశ్ జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు. అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి, గ్రామ ప్రముఖులు ఆముల శ్రీనివాస్, మేర్గు కుమార్, పల్లె రవీందర్, కన్న తిరుపతి, రాజయ్య, లైసెట్టి రవి, బుసిపాక సాగర్, ఊరటి మహేశ్, బీరెల్లి ప్రశాంత్, వేముల సురేశ్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: ఐఎఫ్‌టీయూల విలీనం బలమైన కార్మిక సంఘంగా ఆవిర్భవించబోతోందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చిలుక శంకర్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విప్లవ కార్మిక సంఘాల ఐక్యం సమరశీల పోరాటాలకు ఊతం కానుందని తెలిపారు. కొత్తగూడెంలో ఈనెల 18న జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు బుచ్చన్న, రాయమల్లు, స్వామి, నాగభూషణం, గుండు రాజన్న, వెంకటస్వామి, సుధాకర్, సతీశ్, రవి పాల్గొన్నారు.

పల్లెల్లో వసతుల కల్పనకు కృషి



పనులు ప్రారంభిస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ అన్నారు. మండలంలోని తారుపల్లి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాలతో బుధవారం ఆయన సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు సురేశ్, శివరామకృష్ణ పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌లో వాయినం ఇచ్చుకుంటున్న మహిళలు



రామగుండం: తబితా ఆశ్రమంలో గాలిపటాలతో చిన్నారులు



యైటింక్లయిన్‌కాలనీలో రంగవల్లులు



కాల్వశ్రీరాంపూర్: గంగారంలో కూడార్లై నోములో మహిళ



ఎలిగేడులో వాయినాలు ఇచ్చుకుంటున్న ఆర్యవైశ్య సంఘం మహిళలు

ఇంటింటా సంక్రాంతి వేడుకలు

సుల్తానాబాద్/యైటింక్లయిన్‌కాలనీ/ఎలిగేడు/రామగుండం/కాల్వశ్రీరాంపూర్: పట్టణంలోని పలు ప్రాంతాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య మహిళలు బుధవారం ఇంటింటా తిరుగుతూ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పలు రకాల వస్తువులతోపాటు పసుపు, కుంకుమ దీపం ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. శివాలయంలో వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో దీపాలు వెలిగించారు. ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాల నోములు, వ్రతాలు నిర్వహించారు. మహిళలు వాకిళ్లలో రంగు, రంగుల ముగ్గులు వేశారు. ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలతోపాటు రేగుకాయలు, గరకపోసలు, ధాన్యాలను ఉంచారు. అనంతరం పిండివంటలు చేసుకుని, సంతోషంగా గడిపారు. చిన్నారులు పతంగులు ఎగురవేసి సంబరపడ్డారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం



జూలపల్లి: విజేతలకు బహుమతి ప్రదానం



ఓదెల: బహుమతి అందిస్తున్న మధు

జూలపల్లి: మండలంలోని చీమలపేటలో కురుమ సంఘం, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు మాజీ సర్పంచ్ తొంటి పద్మ బుచ్చయ్య, నాయకులు తొంటి రాజేశం, హరీశ్, రమణ, బుచ్చయ్య, ఉత్తర్ల నారాయణ, సంపత్, యాదగిరి కనుకయ్య పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల: ఓదెలలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి తాటికొండ గౌతమి, ద్వితీయ బహుమతి శాతాల అక్షర, తృతీయ బహుమతి పంజాల ఆరాధ్య అందుకున్నారు. విజేతలకు నిర్వాహకులు మధు బహుమతులు పంపిణీ చేశారు.

ఈసాలతక్కళ్లపల్లిలో..

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రామగుండం కార్పొరేటర్ కౌశిక లత పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు బండి శ్రీనివాస్‌గౌడ్, మల్కల కొమురయ్య, అవినాశ్ పాల్గొన్నారు.



యైటింక్లయిన్‌కాలనీ: గోమాతకు పూజలు



సుల్తానాబాద్: పాల్గొన్న భక్తులు

ఘనంగా గోపూజ

యైటింక్లయిన్‌కాలనీ: టీటీడీ హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం గోపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథచార్యులు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించిన తర్వాత గోమాతను పూజించుకోవడంతో కలిగే శుభ పరిమాణాలు వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో..

సుల్తానాబాద్: పట్టణంలోని పెరికగిద్ద ఆంజనేయస్వామి ఆలయంలో టీటీడీ ధర్మప్రచార పరిషత్ మనగుడి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయంలో గోపూజ నిర్వహించారు. అర్చకులు కొండపలకల అభిలాష్ స్వామి పూజలు చేశారు. టీటీడీ ధర్మప్రచార పరిషత్ జిల్లా ధర్మచార్యులు మెంగని చంద్రశేఖర్ మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రజల్లో భక్తిభావం పెంపొందించడానికి తిరుమలలో జరిగే కార్యక్రమాలను పలు గ్రామాల్లోని ఆలయాల్లో నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా గోవుకు అష్టోత్తర శతనామ పూజ నిర్వహించి పసుపు, కుంకుమ, వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు. కార్యక్రమంలో కత్తెర్ల పోచమల్లు, ఎనగంటి సుభాషిణి, నారాయణరావు, సంతోష్, రంజిత్‌కుమార్, సాహితి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• మాయావతి జన్మదిన వేడుకలు

మంథని: ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు బీఎస్పీ నాయకులు బుధవారం నిర్వహించారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా ఇన్‌చార్జి వరికిల్ల మల్లేశ్, జిల్లా అధ్యక్షుడు ఇరుకిల్ల రాజనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బొందాలు ఉన్నారు.

• నాలుగురోజులుగా తాగునీటి ఇబ్బందులు

సుల్తానాబాద్: పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న ప్రజలకు నాలుగు రోజుల నుంచి మంచినీరు సరఫరా కాక ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు వాపోయారు. పండుగ పూట మానేరు నుంచి నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డామని తెలిపారు. మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీకి చెందిన పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామగుండం: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఎల్లంపల్లికి చెందిన కొమురయ్య చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి వివరాల ప్రకారం అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లికి చెందిన గుమ్ముల కొమురయ్య మంగళవారం రాత్రి వ్యవసాయ పనుల నిమిత్తం రోడ్డుపై వెళ్తుండగా ఓ యువకుడు బైక్‌తో ఢీకొన్నాడు. కిందపడిన కొమురయ్య తలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు 108లో చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు నరేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దపల్లిరూరల్: పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మేకల మల్లేశంను బుధవారం పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన పలువురు నాయకులు సన్మానించారు. మల్లేశం పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నందుకు ఇటీవల చెన్నైలో హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా అవార్డు అందుకున్నారు. నాయకులు కల్వల రాజేశం, లింగయ్య, పోల్‌రాజు ఉన్నారు.

ఆలయానికి విరాళంగా మొదటి నెల జీతం



విరాళం అందిస్తున్న రాజ్‌కుమార్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఈర్ల భాగ్యమ్మ–సమ్మయ్య దంపతుల కుమారుడు రాజ్‌కుమార్ మిషన్ భగీరథ ఏఈగా ఇటీవల ఉద్యోగం పొందాడు. మంగళవారం స్థానిక గరుడాంజనేయ స్వామికి మొదటి నెల వేతనం రూ.50,670 ఆలయ అభివృద్ధికి విరాళంగా అందించి మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక పురోహితులు వాసాలమర్రి సత్యనారాయణశర్మ, పండిత పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, సభ్యులు వీరగోని రమేశ్‌గౌడ్, విట్టం సంపత్, దామ రవి, మల్లేశ్, శంకర్ పాల్గొన్నారు.

ఉత్పత్తి స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించాలి



జీఎంతో మాట్లాడుతున్న జనక్‌ప్రసాద్

గోదావరిఖని: ఉత్పత్తికి అనుబంధంగా స్పెషల్ ఇన్సెంటివ్ స్కీం ఇప్పించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కోరారు. ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్యను బుధవారం ఆయన కలిసి పలు సమస్యలపై మాట్లాడారు. సీహెచ్‌పీలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు ఇప్పించాలని, ఓసీపీ–3లాగే సీహెచ్‌పీలో లంచ్‌కి గంట సమయం కేటాయించాలన్నారు. ఫైర్ కోల్ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. సర్ఫేస్ ఐఆర్ ఫీడర్ సర్వీస్ పూర్తయినందున మార్చాలని కోరారు. స్పెషల్ మాస్కులు అందజేయాలన్నారు. నాయకులు ధర్మపురి, కొత్త సత్యనారాయణరెడ్డి, నవీన్, అవినాశ్, పాషా, రమేశ్, రవి, రాజిరెడ్డి ఉన్నారు.

వాహన తనిఖీలు



తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా నిర్వహించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించినట్లు సీఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు.

ఇంటికే ప్రభుత్వ వైద్యం



వైద్యసేవలు అందిస్తున్న స్టాఫ్ నర్సు ఫర్జానా

జ్యోతినగర్: పండుగ పూట అందరూ సెలవులో ఉంటారు. కానీ మంగళవారం సెలవు రోజు కూడా వృత్తిపై బాధ్యతతో బోధకాలతో ఇబ్బంది పడుతున్న ఒక వ్యక్తికి స్టాఫ్ నర్సు ఫర్జానా వైద్య సేవలందించి అందరి మన్ననలు అందుకున్నారు. రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ న్యూపీకే రామయ్యకాలనీకి చెందిన బలిద్ బీహారి బోధకాలు వ్యాధితో బాధపడుతున్నాడు. సేవా స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షుడు మడిపెల్లి మల్లేశ్ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆర్‌ఎంవో డాక్టర్‌కు సమాచారం అందించారు. కాగా డాక్టర్ నిరుపేద నివసించే ప్రాంతానికి వచ్చి వైద్య సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో అతడికి కాలుకు డ్రెస్సింగ్ చేయాల్సి ఉండగా పండుగ రోజు సైతం బస్తీ దవాఖానాకు చెందిన స్టాఫ్‌నర్సు ఫర్జానా ఇంటి వద్దకే వచ్చి డ్రెస్సింగ్ చేసి కావాల్సిన మందులు అందజేశారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



బహుమతి అందిస్తున్న మాజీ ఎంపీపీ రమాదేవి, నిర్వాహకుడు నవీన్‌కుమార్

జూలపల్లి: గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండలంలోని పెద్దాపూర్‌లో మంగళవారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను కల్లెపెల్లి నవీన్‌కుమార్ నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి మాజీ ఎంపీపీ షీల్డుతో పాటు నగదు బహుమతులు అందజేశారు. విన్నర్‌గా బత్తిని వివేక్, వెంకటేశ్ జట్టుకు మెమొంటోతో పాటు రూ.2వేలు, రన్నర్‌గా నిలిచిన యువతరం యూత్ టీమ్‌కు షీల్డుతో పాటు రూ.వెయ్యి నగదు బహుమతి అందజేశారు. నాయకులు తొగరు శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి ఉన్నారు.

యువ నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యం



సాక్షి మీడియా డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డితో వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం

• 'సాక్షి' డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: యువ నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యమని 'సాక్షి' మీడియా డైరెక్టర్ కాల్వ రాజప్రసాద్‌రెడ్డి, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ అన్నాడి సుధాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం సాక్షి డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డిని, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్‌ను ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, పాలకవర్గం సభ్యులు సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దివంగత కాల్వరాంచంద్రారెడ్డి సేవలు నియోజకవర్గ ప్రజలు మరిచిపోరన్నారు. అలాగే కేఆర్‌పీ రెడ్డి సైతం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి విలువైన స్థలాన్ని విరాళంగా అందించి తండ్రి అడుగు జాడల్లో నడిచిన తనయుడిగా ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అంతకుముందు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దివంగత నేత స్వర్గీయ రాంచంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ సీఈవో కోలేటి శ్రీనివాస్, డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రాంచంద్రం, నార్ల విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు రమేశ్, మొండయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రాజన్న, మునీర్, శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

ఐబీకాలనీ క్వార్టర్లలో సౌకర్యాలు కల్పించాలి



మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: స్థానిక సింగరేణి ఐబీకాలనీ క్వార్టర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఐబీకాలనీలో బుధవారం ఆయన పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఐబీకాలనీ క్వార్టర్లలో ఉండలేకపోతున్నామని, పరిష్కారం చూపాలని కార్మిక కుటుంబ సభ్యుల కోరారు. డ్రైనేజీ వాసనతో ఉండలేకపోతున్నామని తెలిపారు. కాలనీలో మంచినీళ్లు, రోడ్ల మరమ్మతు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సివిల్ డిపార్ట్‌మెంట్‌ను ముట్టడిస్తామని పేర్కొన్నారు. నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, తోట నరహరిరావు, పెండ్లి తిరుపతిరెడ్డి, సానబోయిన సాయిప్రకాశ్ ఉన్నారు.

ప్రతీ ఇంట్లో సంక్రాంతి వెలుగులు నింపాలి



విజేతలకు బహుమతి అందిస్తున్న శిరీష

జ్యోతినగర్: సంక్రాంతి పండుగ ప్రతీ ఇంట్లో వెలుగులు నింపాలని ఆర్జీ–1 సింగరేణి సేవాసమితి ప్రధాన కార్యదర్శి కేవీ శిరీష ఆకాంక్షించారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో హిందూవాహిని, మేడి తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మహిళల ముగ్గుల పోటీలకు ఆమె హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. ఆమె మాట్లాడుతూల మన సంస్కృతికి అద్దం పట్టేలా మహిళలు ముగ్గులు వేయడం బాగుందన్నారు. సేవా సమితి జాయింట్ సెక్రటరీ బీనా సింగ్, ఇందారం సునీత, అన్నపూర్ణ, హిందూవాహిని బాధ్యులు సంతోష్‌రెడ్డి, సతీశ్, శ్రీకాంత్, సాయి, శివ, నరేశ్, చిరంజీవి, వెంకటేశ్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మీ డే




సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రామగిరి: ఆర్మీ డేను పురస్కరించుకుని సెంటినరి కాలనీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మీ మాజీ అధికారులను సన్మానించారు. ఆర్మీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో సేవలందిస్తున్న మాజీ సైనికులు కోట రవీందర్‌రెడ్డి, మదన్‌ప్రసాద్, ఖాసీం, ధరేందర్‌ను సన్మానించారు. ఓసీపీ–2 సంక్షేమ అధికారి ప్రీతి, లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, మారుతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సుల్తానాబాద్: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో పోలీసులు ముందస్తుగా సుల్తానాబాద్‌లోని బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఇంటింటికీ వెళ్లి పట్టణంలో ఉన్న ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళనలు చేపడతారని ఇంటెలిజెన్స్ వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వదిలిపెట్టారు. మాజీ ఏఎంసీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు సూర శ్యామ్, దయాకర్, బాపూరావు, రఫీక్, సంపత్‌గౌడ్ ఉన్నారు.

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి గొల్లవాడ 6వ వార్డులో మురికి కాలువ పరిస్థితి అధ్వానంగా ఉంది. మురికి కాలువలో చెత్తచెదారం, మురుగు నీటితో నిండడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దీని గురించి పట్టించుకునే వారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500